డా|| బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం

ఎస్.జి.ఓ. మేనేజ్మెంట్ లో సర్టిఫికెట్ ప్రోగ్రాం

ప్రియమైన విద్యార్ధినీ, విద్యార్థులకు, ఎన్. జీ. ఓ. మేనేజ్ మెంట్ లో సర్టిఫికేట్ ప్రోగ్రాంకు

చెందిన అసైన్మెంట్లు ()ఈ లేఖతో జత పరిచి పంపుతున్నాము. క్రింది సూచనలను జాగ్రత్తగా చదువుకొని సమాధానాలు వ్రాయండి.

1) ప్రతి కోర్సుకి రెండు అసైన్మెంట్లు ఇచ్చాము. ప్రతి అసైన్మెంట్లో మూడు ప్రశ్నలుంటాయి. అన్ని ప్రశ్నలకి సమాధానాలు వ్రాయండి. అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

2) ప్రతి కోర్సుకి 100 మార్కులుంటాయి. అందులో 30 మార్కులు అసైన్మెంట్స్కి, మిగితా 70 మార్కులు సంవత్సరాంత పరీక్షలకు ఉంటాయి. వీటిలో పాస్ అవటానికి కనీసం 40%మార్కులు [అంటే అసైన్మెంట్లలో 6+6 = 12 మార్కులు మరియు సంవత్స రాంత పరీక్షలో 28 మార్కులు] రావాలి.

3) ప్రతి అసైన్మెంట్కు గరిష్టంగా 15 మార్కులు కాబట్టి. అందులో 6 మార్కులు వస్తేనే పాసవతారు. అంటే రెండు అసైన్మెంట్స్కి 6+6 -12 మార్కులు రావాలి.

4) ఒకవేళ అసైన్మెంట్స్ కనీస మార్కులు రాకపోతే మళ్ళీ మీ తర్వాత బ్యాచ్కి ఇచ్చే అసెన్మెంట్లను సమర్పించాల్సిఉంటుంది.

అసైన్మెంట్లను మీ అధ్యయన కేంద్రంలో వ్యక్తిగతంగా కానీ (లేదా) రిజిష్టర్ పోస్టుద్వారా కానీ సమర్పించండి.

6) మీరు సమర్పించే అసైన్మెంట్ల కాపీని, మీ రిఫరెన్సు కోసం భద్రపరుచుకోండి.

7) అసైన్మెంట్లు సమర్పించడానికి చివరి తేదీ:

8) మీరు సమర్పించవలసిన ప్రాజెక్టు రిపోర్టుకి చెందిన సూచన - లను కూడా పంపుతున్నాము. వాటిని జాగ్రత్తగా చదివి మీ ప్రాజెక్టు రిపోర్టును **14/08/2026** తేది: లోగా మీ అధ్యయన కేంద్రంలో సమర్పించండి.

9) అసైన్మెంట్లు సమర్పించడంలో కాని లేదా ప్రాజెక్టు రిపోర్టు తయారీకిగానీ మీకు ఏవైనా సందేహాలు ఉంటే క్రింది నంబరుకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చు:

Head
Dept. of Business Management

DR.B.RAOU

డా. బిఆర్అంబేద్కర్సార్వత్రికవిశ్వవిద్యాలయం

బిజినెస్మేనేజ్మెంట్విభాగం

CNGO-001:ప్రభుత్వేతర సంస్థలు - నిర్వహణ

అసైన్ మెంట్-I

1. ఎ) ప్రభుత్వేతర సంస్థలు (NGOs) అనగానేమి? భారతదేశంలో ఉన్న ప్రభుత్వేతర సంస్థల గురించి వివరంగా రాయండి. మీకు తెలిసిన ఒక ఎన్.జి.ఓ. యొక్క సేవలు మరియు కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించండి.

   బి) "ప్రభుత్వేతర సంస్థల దీర్ఘకాలిక లక్షణాలను సాధించుటకు బహిర్గత అవకాశాలను అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది". వివరించండి.

2. ఎ) పేదరికాన్ని నిర్వచించి, పేదరికంలోని వివిధ అంశాలను విశదీకరించండి. అలాగే ఒక పేదరిక నిర్మూలన ప్రభుత్వ పథకాన్ని ఉదాహరణగా వివరించండి.

   బి) ఎన్.జి.ఓ. సంస్థలలో మంచి పరిపాలన అవసరాన్ని వివరించండి. అలాగే మీకు తెలిసిన ఒక ఎన్.జి.ఓ. యొక్క పరిపాలన విధానాన్ని క్లుప్తంగా వివరించి, డిజిటల్ గవర్నెన్స్ పాత్రను తెలియజేయండి.

3. ఎ) ఒక సంస్థ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను ఉదాహరణలతో వివరించండి. అదేవిధంగా ఒక విజయవంతమైన సంస్థ అభివృద్ధికి దోహదపడిన అంశాలను సంక్షిప్తంగా వివరించండి.

   బి) స్వాట్ (SWOT) విశ్లేషణను వివరించండి.

అసైన్ మెంట్-II

1. ఎ) "భావ ప్రసారం అనేది జీవితంలో అంతర్భాగము" – భావ ప్రసారాన్ని నిర్వహించు పద్ధతిని వివరించండి. అలాగే ఒక ఎన్.జి.ఓ. లేదా సామాజిక సంస్థ ఉపయోగిస్తున్న ఆధునిక కమ్యూనికేషన్ పద్ధతులను సంక్షిప్తంగా వివరించండి.

   బి) ఇంటర్వ్యూలోని కీలక అంశాలు మరియు రకాలను వివరించండి. మీరు ఒక ఎన్.జి.ఓ. నడిపిస్తున్నప్పుడు ఎలాంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఇంటర్వ్యూ నిర్వహిస్తారో ఉదాహరణలతో వివరించండి.

2. ఎ) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనగానేమి? అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపయోగాలను వివరించండి.

   బి) డిజిటల్ ఫండ్రైజింగ్ మరియు క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఎన్.జి.ఓ.లు వనరులను ఎలా సమీకరిస్తున్నాయో ఉదాహరణలతో వివరించండి.

3. ఎ) ఫలితాల ఆధారిత నిర్వహణ (Results-Based Management) మరియు ప్రభావ మూల్యాంకనం (Impact Assessment) యొక్క ప్రాముఖ్యతను వివరించండి.

   బి) డిజిటల్ వార్షిక నివేదికలు మరియు ESG (Environmental, Social and Governance) నివేదికల ప్రాముఖ్యతను విశదీకరించండి.

డా. బిఆర్అంబేద్కర్సార్వత్రికవిశ్వవిద్యాలయం

బిజినెస్మేనేజ్మెంట్విభాగం

CNGO-002: మేనేజ్ మెంట్ విధులు

అసైన్ మెంట్-I

1. ఎ) ట్రస్టు మరియు సొసైటీ (Society) స్థాపనకు అవసరమైన దస్తావేజులను వివరించండి. అలాగే ట్రస్టు లేదా సొసైటీ నమోదు ప్రక్రియలో డిజిటల్ పోర్టల్స్ మరియు ఆన్‌లైన్ సేవల పాత్రను వివరించండి.

   బి) వార్షిక నివేదిక (Annual Report) అనేపదాన్ని నిర్వచించి, నివేదిక తయారీ విధానాన్ని విపులంగా వివరించండి.

2. ఎ) బడ్జెట్ అనగానేమి ? వివిధ రకాల బడ్జెట్ల గురించి రాయండి.

   బి)మార్కెటింగ్ ప్రక్రియ అందు ఉన్న నాలుగు అస్థిరమైన అంశాలగురించి విపులంగావివరించండి.

3. **ఎ)** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (SDGs) సాధనలో సామాజిక మార్కెటింగ్ యొక్క పాత్రను వివరించండి.

బి) మహిళా సాధికారత, డిజిటల్ అక్షరాస్యత మరియు జీవితాంత విద్య (Lifelong Learning) కార్యక్రమాలలో ఎన్.జి.ఓ.ల పాత్రను విశదీకరించండి.

అసైన్ మెంట్-II

1. ఎ)ప్రాజెక్ట్‌నిర్వహణఅనగానేమి?ప్రాజెక్ట్ నిర్వహణకొరకుఉండేఅల్లికలగురించిక్లుప్తంగావివరించండి.

   బి) ప్రాజెక్ట్ వ్యయ విశ్లేషణ ముఖ్య ఉదేశ్యం మరియు ప్రాజెక్ట్ వ్యయ విశ్లేషణ విధానాన్ని చర్చించండి

2. ఎ)"ఆర్థిక వనరుల కొరకు ప్రతి పాదనలు పంపే ముందు బడ్జెట్ ప్రతిపాదన చాలా ముఖ్యమైన అంశం", క్లుప్తంగా చర్చించండి.

   బి) అంతర్గత ఆదాయ సృష్టి దారి తీసే కారణాలను వివరించండి.

3. ఎ)ప్రపంచ వ్యాప్తంగా ఎన్ జి ఓ లు విత్త సేకరణకు అవలంభిస్తున్న పద్ధతుల గురించి వివరించండి.

   బి)మీకు తెలిసిన ఒక స్వచ్చంద సంస్థ , ఆదాయ సేకరణ మరియు అభివృద్ధికోసం చేసే విధాన్నాన్ని వివరించండి.

డా. బిఆర్అంబేద్కర్సార్వత్రికవిశ్వవిద్యాలయం

బిజినెస్మేనేజ్మెంట్విభాగం

CNGO-003:ఆరోగ్య రక్షణ నిర్వహణ

అసైన్ మెంట్-I

1. ఎ) ఆరోగ్య రక్షణ నిర్వహణ, జాతీయ జనాభా పాలసీ యొక్క ముఖ్య ఉదేశ్యం మరియు వ్యూహాత్మక ఇతివృత్తం ని గుచించి సమగ్రంగా వివరించండి.

   బి) జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ యొక్క లక్ష్యాలు సాధించటం లో ఆశా నిర్వాహకురాల కృషిని వివరించండి.

2. ఎ) గ్రామాలకు వైద్య సేవలు అందించటం లో ఆశా కార్యకర్తల కృషి గణనీయమైంది . వివరించండి.

   బి) జాతీయ ఎయిడ్స్ నివారణ ప్రోగ్రాం యొక్క ముఖ్యమైన అంశాలను గురించి చర్చించండి. మరియు ఎయిడ్స్ నివారణ కొరకు యునైటెడ్ నేషన్స్ యొక్క ప్రధమ చర్యలను రాయండి.

3. ఎ) ఎన్. జి.ఓ ల యొక్క పరిణామ క్రమాన్ని నిర్వచించి, ఆరోగ్య పరిరక్షణ లో ఎన్. జి.ఓ ల యొక్క ప్రయోగాలను తెలపండి.

బి)పర్యావరణాన్ని నిర్వచించి , పర్యావరణ కాలుష్యానికి మానవ కారణాలనుగురించి రాయండి.

అసైన్ మెంట్-II

1. ఎ) మారిన భారతీయ సమాజం ,పట్టణీకరణ మరియు ఎయిడ్స్ కి మధ్య ఉన్న సంబంధాన్ని క్లుప్తంగా రాయండి.

   బి) స్త్రీల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలను వివరించి,మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టే ప్రస్తుత కార్యక్రమాలను గురించి సంక్షిప్తం గా రాయండి.

2. ఎ)భారత దేశ ఆరోగ్య సూత్రములు మరియు ప్రస్తుత విలువలను రాయండి.

   బి)చట్టము అనగానేమి ? అలాగే భారత ప్రభుత్వ విధానాన్ని తెలపండి.

3. ఎ)"సమాజం లో కదలిక తేవడానికి విద్య చాలా అవసరం" వివరించండి.

   బి)ఆరోగ్య రక్షణ లో పబ్లిక్ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యము యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను ఉదాహరించండి.